నేటి దినపత్రిక
18వ
సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
శనివారం,30 నవంబర్ 2024 8 పేజీలు

# ఎంఏ షరీఫ్ బాధ్యతలు స్వీకరణ

## : అభినందించిన నరసాపురం నేతలు




**అమరావతి,నర్సాపురం, మేజర్ న్యూస్ :** మైనార్టీ కార్పొరేషన్ అభివృద్ధి చైర్మన్‌గా, ప్రభుత్వ సలహాదారుగా మాజీ శాసనమండలి చైర్మన్ ఎంఏ షరీఫ్ అమరావతిలో శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. నర్సాపురం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, ఆ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు వ్యక్తిగత కార్యదర్శి సంకు భాస్కర నాయుడుశుభాకాంక్షలు తెలిపారు.పుష్ప గుచ్చాలు అందించి నర్సాపురం అభివృద్ధికి పూర్తి సహకారం అందించాలనికోరారు.కొల్లు పెద్దిరాజు,జక్కం శ్రీమన్నారాయణ, మౌలాలి, మల్లాడి మూర్తి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

# నిర్దేశించిన సమయంలోగా పనులు పూర్తిచేయాలి..

## - ప్రభుత్వ శాఖల ప్రణాళికల లక్ష్యసాధనపై సమీక్ష




**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులువారి శాఖలప్రణాళికలో నిర్దేశించిన లక్ష్యాల సాధన పూర్తిచేసేందుకు కృషి చేయాలనీ జిల్లాకలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు .శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని గౌతమీ సమావేశపు హాలులో జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో వారి శాఖల ప్రణాళిక లక్ష్య సాధనపై కలెక్టర్ సమీక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల ప్రణాళికలో భాగంగా జిల్లాలోని వ్యవసాయం, ఉద్యానవన శాఖ, మత్స్యశాఖ, పరిశ్రమలు, విద్యా,వైద్యం,రోడ్లు,భవనాలు, ఐసిడిఎస్, పౌరసరఫరాలు,పంచాయతీరాజ్,రోడ్లుభవనాలు,డిఆర్‌డిఏ, ఆర్డబ్ల్యు ఎస్, ఇరిగేషన్, గ్రామీణ అభివృద్ధి, తదితర శాఖల పరిధిలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆశాఖల ద్వారా కేటాయించిన నిర్దేశించిన లక్ష్యాలలో పూర్తిచేయవలసిన లక్ష్యాలను సమీక్షించారు.ఆయా పనుల లక్ష్యాలను నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేయాలనీ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. శాఖల కేటాయింపుప్రణాళిక అమలులో ఏలూరు జిల్లాను రాష్ట్ర స్థాయిలో ముందుస్థానంలో నిలిపేలా అధికారులు కృషి చేయాలని.లక్ష్యాల సాధనపై ఆయా శాఖలు రూపొందించిన నివేదికలను పరిశీలించి సంబంధిత అధికారులకు తగు సూచనలను కలెక్టర్ జారీ చేశారు. సమావేశంలోడీఆర్డీఏ పీడీ విజయ రాజు, డిఎంహెచ్ఓ డా.శర్మిష్ఠ, డీఈఓ వెంకట లక్ష్మమ్మ, జిల్లా వ్యవసాయశాఖాధికారి హబీబ్ భాషా, పరిశ్రమలశాఖ జనరల్ మేనేజర్ ఆదిశేషు, ఉద్యాన వనాలు శాఖాధికారిరామ్మోహన్, ఐసిడిఎస్ పద్మావతి, గృహనిర్మాణ శాఖాధికారి శ్రీనివాస్,నగరపాలక సంస్థ కమీషనర్ ఏ.భానుప్రతాప్, తదితర శాఖల అధికారులు సమీక్షలో పాల్గొన్నారు.






## ఉల్లాసంగా,ఉత్సాహంగా

# కలెక్టరేట్ వన సమారాధన

## - కబడ్డీ,వాలీబాల్, షటిల్ బ్యాట్మెంటన్ ఆడిన కలెక్టర్,జెసి,ఉద్యోగులు

**భీమవరం,మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టరేట్ దగ్గరలోని ప్రకృతి ఆశ్రమం ఎదురుగా మామిడి తోటలో శుక్రవారం వన సమారాధన కార్యక్రమాన్ని రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్వో మొగిలి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. పని ఒత్తిడిలో ఆటవిడుపులాగా జిల్లా కలెక్టరు, జిల్లా జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ, ఆర్డీవోలు, తాహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, కలెక్టరేట్ లోని వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బందితో వన సమారాధన కార్యక్రమం ఆట, పాటలతో ఆద్యంతం ఉత్సాహభరితంగా సాగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ నిరంతరం వివిధ పనుల ఒత్తిడిలో సతమతమయ్యే అధికారులు, సిబ్బందికి కొంత ఆటవిడుపు కార్యక్రమం చేపట్టాలనే ఉద్దేశంతో ఈ వన సమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

- తరువాయి 2లో..




# వితంతు మహిళకు గ్లోబల్ సపోర్ట్ ఆర్గనైజేషన్ చేయూత

## - నెలకు రూ.4 వేలు చొప్పున 6 నెలలు ఆర్థిక సహకారం

**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** గ్లోబల్ సపోర్ట్ ఆర్గనైజేషన్ ఫౌండర్ చెన్నా త్రికళ ఆధ్వర్యంలో భర్తను కోల్పోయినఒంటరి మహిళకు శుక్రవారం ఆర్థిక సహాయం అందించారు.రూరల్ మండలం బంగాం గూడానికి చెందిన

- తరువాయి 2లో..

# పనిచేయలేకపోతే సెలవు పెట్టి వెళ్లిపోండి : చైర్ పర్సన్

## - కౌన్సిల్ సమావేశంలో కమిషనర్ తీరుపై మండిపడ్డ ప్రజాప్రతినిధులు

**నరసాపురం, మేజర్ న్యూస్:** మున్సిపల్ సాధారణ సమావేశం చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున కొత్త పనులు ప్రతిపాదన చేయనప్పటికీ పారిశుధ్యం, తాగునీరు, మౌలిక వసతులపై చర్చించేందుకు సమావేశం ఏర్పాటు చేశారు.ఎజెండా చదవకముందే కౌన్సిలర్ కేసరి గంగరాజు మాట్లాడుతూ సచివాలయ సెక్రటరీలను ఎందుకు బదిలీ చేశారో తెలపాలనిఅడిగారు. బదిలీ అయిన వారిస్థానంలో కనీసం ఇన్చార్జులను కూడా నియమించ కుండా, ప్రజాప్రతినిధులకు తెలపకుండా ఎలా బదిలీ చేస్తారన్నారు. వైస్ చైర్ పర్సన్ కామన నాగిని మాట్లాడుతూ వార్డులలో జరిగే కార్యక్రమాలను ప్రజా ప్రతినిధులకు తెలియకుండా కమిషనర్ ఏకపక్షముగా వ్యవహరి స్తున్నారని, ప్రజాస్వామ్యంలో ఈపద్ధతి మంచిది కాదన్నారు. ప్రజాప్రతి నిధులుగా మాకు ఏమీ తెలవకపోతే మేము ఎందుకు అంటూఆవేదన వ్యక్తంచేశారు.మరో వైస్‌చైర్మన్

- తరువాయి 2లో..



# పోలీసుల సంక్షేమానికి కృషి

## ఎస్‌పి ప్రతాప్ శివ కిషోర్

**ఏలూరు,మేజర్ న్యూస్:** పోలీసు సిబ్బంది శాఖాపరమైన సమస్యలపై పోలీస్ సిబ్బంది సంక్షేమ దివాస్‌ను జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించారు. జిల్లాలో ఉన్న వివిద పోలీస్‌స్టేషన్‌లు, విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ సిబ్బంది, ఏ.అర్ సిబ్బంది హెూమ్ గార్డ్స్ వారి సమస్యలు గురించి ఎస్పీకి తెలియ చేశారు.జిల్లా ఎస్పీసిబ్బంది నుండి స్వయంగా వినతులను స్వీకరించారు. వారి సమస్యలను సమగ్రంగా అడిగి తెలిసికొని వాటిపై సత్వరమే తగు పరిష్కార చర్యలు తీసుకుంటామని పోలీస్ సిబ్బందికి భరోసా కల్పించారు.ఆయా సమస్యలనుత్వరితగతిన పరిష్కారిం చలనిసంబంధిత పోలీస్ ప్రధానకార్యాలయంఅధికారులకు ఎస్పీ ఆదేశించారు.

# గోకవరం బస్టాండ్ వద్ద ఐఈసి స్టాల్ ప్రారంభం

- హెచ్.ఐ.వి/ఎయిడ్స్", సుఖవ్యాధులు మరియు టి.బి వ్యాధులపై అవగాహన
- డిఎల్ఎస్ఎ కార్యదర్శి కె ప్రకాష్ బాబు
- జిల్లా ఎయిడ్స్ కంట్రోల్ అధికారి వసుంధర



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు ప్రపంచ ఎయిడ్స్ దినం 1వ తేదీ డిసెంబర్ ప్రతీ సంవతరం ప్రజలకు అవగాహన కల్పించేందుకు అనేక కార్యక్రమములు నిర్వహించడము జరుగుతోందని జిల్లా న్యాయ సేవాధికర సంస్థ కార్యదర్శి కె ప్రకాష్ బాబు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక గోకవరం బస్టాండ్ వద్ద హెచ్.ఐ.వి/ఎయిడ్స్", సుఖవ్యాధులు మరియు టి.బివ్యాధులపై అవగాహన కల్పించేందు ఒక సమాచార ప్రచార కేంద్రమును ప్రారంభించారు. ఈ సందర్భంగా కె ప్రకాష్ బాబు మాట్లాడుతూ ప్రపంచ ఎయిడ్స్ దినము సందర్భంగా జిల్లాలో అనేక అవగాహన కార్యక్రమములు మరియు "హెచ్.ఐ.వి/ఎయిడ్స్" పై విస్తృత ప్రచారము వైద్య ఆరోగ్య శాఖ వారు చేస్తున్నారని తెలియజేస్తూ యువత "హెచ్.ఐ.వి/ఎయిడ్స్" వ్యాది పట్ల అవగాహన మెలగాలని తెలిపారు.తూర్పుగోదావరి జిల్లాను "హెచ్.ఐ.వి/ఎయిడ్స్" రహిత జిల్లాగా చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలియజేశారు. జిల్లా లెప్రసి, ఎయిడ్స్ మరియు టీబీ అధికారి డాఎన్.వసుంధర మాట్లాడుతూ, ఈ కార్యక్రమాలలో బాగంగా జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ ఆద్వర్యంలో 29 వ తేదీ మరియు 30 వ తేదీ రెండు రోజుల పాటు ప్రజలకు"ఈ కార్యక్రమములో సంతకల సేకరణ కూడా నిర్వహించ నున్నట్లు తెలిపారు. ప్రకాష్ బాబు, సెక్రెటరీ, జిల్లా న్యాయ సేవ సదన్, వారు మరియు డా. ఎన్. వసుందర,ప్రారంబించారు. 30వ తేదీనాడు సాయంత్రం 3గంటలకు ప్రభుత్వ ఆర్ట్స్ కళశాల (అటానమస్) ప్రాంగణములో ట్రాన్స్‌జెండర్లకు మరియు హెచ్.ఐ.వి భాదిత మహిళాలకు వారి కుటుంబ సభ్యులకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామని అనంతరం కొవ్వొత్తులతో ప్రదర్శన ఉంటుందని, డిసెంబర్ 1వ తేదీన ప్రభుత్వ ఆర్ట్స్ కళశాల (అటానమస్) సమావేశా మందిరములో ఉదయం ఉదయం 9 గంటలకు సమాజంలో వివక్షత తగ్గించే లక్ష్యంతో హెచ్.ఐ.వి బాదిత పిల్లలు, వారి కుటుంబ సభ్యులు, ట్రాన్స్ జెండర్లు మరియు జిల్లా అధికారులతో కలిపి సామూహిక అల్పాహారము చేసే కార్యక్రమము నిర్వహిస్తామన్నారు.జిల్లాలో జాతీయ ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమ ములో ఉత్తమ సేవలు అందించిన వారికీ జనపీకతో పాటు ప్రశంస పత్రములు అతిదుల చేతులమీదుగా అందిస్తామని, అనంతరం వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, స్వచ్చంద సంస్థల సిబ్బందితో, విద్యార్దిని విద్యార్థుల తో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో డా. జ్యోతి కిరణ్, ఎయిడ్స్ కంట్రోల్ ప్రతినిధి బాలాజీ, ఏ.ఆర్.టి సిబ్బంది, ఐ.సి.టి.సి, డి.ఎస్.ఆర్.సి, సిబ్బంది స్వచ్చందసంస్థల సిబ్బంది పాల్గొన్నారు.

## మధురపూడి విమానాశ్రయ ఎక్సటెన్షన్ పనుల పురోగతిపై వీడియో కాన్ఫరెన్స్

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** మధురపూడి విమానాశ్రయానికి సంబంధించిన పనులు షెడ్యూల్‌కి అనుగుణంగా పురోగతిలో ఉన్నట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి,ఎయిర్పోర్ట్ అథారిటీ డైరెక్టర్ ఎస్. జ్ఞానేశ్వర్‌లు పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం నైపుణ్యాభివృద్ధి, ఇన్ఫ్రా & డెవలప్మెంట్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ అమరావతీ నుంచి విమానాశ్రయ పనులపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈసందర్భంగా కలెక్టర్ పిప్రశాంతి వివరాలు తెలియచేస్తూ,మధురపూడి విమానాశ్రయానికి సంబంధించి పనులు చేపట్టడం జరుగుతోందని, భూసేకరణకి చెందిన మ్యూటేసన్ పూర్తి కాగా, ఐదు ఎకరాలకు సంబందించి పనులు ఈ వారంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. రెండు కోర్టు కేసులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్నట్లు తెలిపారు. వ్యవసాయ క్షేత్రాలకు అనుసంధానం రహదారి మార్గం విషయం కూడా పరిష్కారం చెయ్యవలసి ఉందని తెలియ చేశారు. ఆర్థిక పరమైన అంశాల నేపథ్యంలో వాటి పరిష్కార దిశగా అడుగులు వేయడం జరుగుతోంది అని వివరించారు. ఎయిర్పోర్ట్ అథారిటీ డైరెక్టర్ ఎస్. జ్ఞానేశ్వర్, డిజిఎమ్ (సివిల్ ఇంజనీర్) శ్రీనివాస్ లు పనుల పురోగతి పై వివరాలను తెలియ చేశారు.రూ 173 కోట్ల 28 లక్షల తో చేపట్టనున్న పనుల్లో ఆర్ సీసీ పనులు 99 శాతం పూర్తి అయ్యినట్లుతెలిపారు. మాన్సన్ పనులు25శాతం,ఫాబ్రికేషన్ పనులు 20 శాతం పూర్తి చేశామన్నారు. 2025 ఆగష్టు 11 వ తేదీ నాటికి పనులని పూర్తి చేసే విధానంలో చర్యలు తీసుకుంటామని తెలిపారు

## ఆదిత్య డిగ్రీ కళాశాలలో తెలుగు భాషాభివృద్ధికై భాషా ప్రాజెక్టులు నిర్వహణ

**కాకినాడ, మేజర్‌న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల(స్వయం ప్రతిపత్తి) తెలుగు విభాగం ఆధ్వర్యంలో భాషాభివృద్ధి భాషా ప్రాజెక్టు లను రూపొందించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీ.జి కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఈ.వి.ఎల్. నాయుడు తెలియజేశారు. తెలుగు భాషపై విద్యార్థులు మరింత పట్టు సాధించాలనే ఉద్దేశంతో ఆదిత్య డిగ్రీ కళాశాల తెలుగు శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులతో 600లకు పైగా భాషా ప్రాజెక్టులను తయారు చేయించారు. విద్యార్థులు తమ గ్రామాలకు చెందిన గ్రామీణ విశేషాలతోపాటు, కవితలు మరియు కథలను ఈ ప్రాజెక్టులలో పొందుపరిచారు. వీరిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు డాక్టర్ బిఈవిఎల్ నాయుడు ప్రశంసా పత్రాలను మరియు జ్ఞాపికలను అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాయుడు మాట్లాడుతూ ఈ విధమైన ప్రాజెక్టు వర్క్‌ల వలన భాషాభివృద్ధితో పాటు విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయవచ్చు అని అన్నారు. తెలుగు భాషా పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. తెలుగు ప్రాజెక్టులను పర్యవేక్షించిన ఆదిత్య డిగ్రీ కళాశాలల డిన్ టీ తేజేశ్వరరావును ఈ సందర్భంగా డాక్టర్ నాయుడు అభినందించారు. బీకాం చదువుతున్న ఎం హర్షిత ప్రథ మ, బిఎస్సి చదువుతున్న టి యశస్విని ద్వితీయ, బీసీఏ డేటా సైన్స్ చదువుతున్న ఎన్ జ్యోస్న తృతీయ స్థానాలు సాధించారు. ఈ సందర్భంగా తెలుగు శాఖ విభాగాన్ని ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్. శేషా రెడ్డి, డిగ్రీ మరియు పీజీ కళాశాలల సెక్రటరీ ఎన్. సుగుణ రెడ్డి అభినందించారు.

# ఉల్లాసంగా,ఉత్సాహంగా కలెక్టరేట్ వన సమారాధన

మొదటిపేజి తరువాయి

చంద్రుడు కృత్తికా మాసంలోకి వచ్చినప్పుడు కార్తీక మాసం వస్తుందని, కార్తీక మాసానికి సరి సమానమైన మాసం మరొకటి లేదని, అంతటి విశిష్టతను ఈ మాసం కలిగి ఉందన్నారు. రేపటి నుంచి అధికారులు, సిబ్బంది రెట్టింపు నూతన ఉత్సాహంతో విధులను నిర్వర్తించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. తొలుత జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి రెండు జట్లుగా ఏర్పడి స్వయంగా వాలీబాల్, షటిల్ బ్యాట్మెంటన్ ఆటలను ఆడి అధికారులు, సిబ్బందిలో నూతన ఉత్సాహాన్ని నింపారు. జిల్లా కలెక్టర్ మహిళా అధికారులతో కలిసి కబాడీ ఆటను ఉత్సాహంగా ఆడారు. డ్వామా పిడి కెసిహెచ్ అప్పారావు చెప్పిన కార్తీక మాసం విశిష్టత, ఆకువీడు తహసిల్దార్ పాడిన ఫోక్ సాంగ్, ఆకివీడు మున్సిపల్ కమిషనర్ "టీ" మీద పాడిన పేరడీ సాంగ్, మున్సిపల్ పాఠశాల టీచర్ పాడిన "అమ్మ" పాట, కలెక్టరేట్ సిబ్బంది పాడిన పాటలు అందరిని ఉర్రూతలు ఊగించాయి. వన సమారాధనలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది ఆప్యాయంగా ఒకరిని ఒకరు పలకరించుకుంటూ ఆటపాటలతో ఆద్యంతం ఉత్సాహంగా గడపటం కానవచ్చింది. కార్తిక వన సమాధాన భోజన ఏర్పాట్లు ప్రత్యేకతను సంతరించుకున్నాయి. చివరిగా వివిధ ఆటల్లో గెలుపొందిన సిబ్బందిని జిల్లా కలెక్టర్ అభినందిస్తూ, పోటీల్లో గెలుపొందిన విన్నర్స్,రన్నర్స్ టీమ్‌లకు జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎయస్పి వి.భీమారావు, జిల్లా రెవిన్యూ అధికారి యం.వెంకటేశ్వర్లు, కెఆర్ఆర్‌సి డిప్యూటీ కలెక్టరు బి.శివనారా యణ రెడ్డి, ఆర్డీవోలు దాసిరాజు,కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఖతీభ్ కౌసర్ భానో,వివిధ శాఖల జిల్లా అధికారులు, తహశీల్దార్లు, యంపిడివోలు, పురపాలక సంఘం కమీషనర్లు,డిప్యూటీ తహశీల్దార్లు, జిల్లా కలెక్టరు కార్యాలయం సూపరింటెండెంట్లు, వివిధ శాఖల సిబ్బంది,వ్యాఖ్యాతలు బాజింకి గంగామహేష్ నాయుడు, బడుగు చంద్ర శేఖర్, సంగడి రాజు, ఆటల పోటీల రిఫరీలు కె.విజయ శ్రీ, జి.నర్మదా, ఇందిరా వాణి, ఎండి.కుద్దూస్, కె.చిట్టిబాబు, సిహెచ్ పరశు రాం నాయుడు,తదితరులు పాల్గొన్నారు.

## వితంతు మహిళకు గ్లోబల్ సపోర్ట్ ఆర్గనైజేషన్ చేయూత

మొదటిపేజి తరువాయి

లక్ష్మీ అనే మహిళ రెండు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో భర్తను కోల్పోవడం జరిగింది. ఆమెది నిరుపేద కుటుంబం. ఇద్దరు చిన్నపిల్లలు. ఈ విషయాన్ని అక్కడ ప్రైమరీ స్కూల్ టీచర్ ప్రకాష్ త్రికళకు తెలియపరచగా,ఆమెకునెలకురూ.4వేల చొప్పున 6 నెలల వరకు ఆమెకు అందిస్తే కొంతవరకు చేదోడుగా ఉంటుందని దాతల ద్వారా ఆగస్టు నెలలో 8వేల రూపాయలు అందించడం జరిగింది. అలాగే ఇప్పుడు మరో రెండు నెలలకు 8వేల రూపాయలు ట్రస్టీ చెన్నా జనార్ధన్ రావు అందించడం జరిగింది. అలాగే ఈమె పూర్తిస్థాయిలో కోలుకున్న తర్వాత ఆమె జీవనోపాధికి ఏదైనా ఏర్పాటు చేయుటకు ప్రయత్నిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పిడి సంపత్ కుమార్ పాల్గొని గ్లోబల్ సపోర్ట్ ఆర్గనైజేషన్ ఇటువంటి నిరాహార కుటుంబాలకు చేయూత నివ్వడం హర్షించదగ్గ విషయమని, గ్లోబల్ సపోర్ట్ ఆర్గనైజేషన్ మరిన్నిసేవా కార్యక్రమాలు కొనసాగించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నీలాద్రి పురంఎంపీటీసీ సత్యనారాయణ, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## పనిచేయలేకపోతే సెలవు పెట్టి వెళ్లిపోండి : చైర్ పర్సన్

మొదటిపేజి తరువాయి

కొత్తపల్లి నాని మాట్లాడు తూ పాలనంత సచివాలయం ద్వారానే కొనసాగుతుందని సచివాలయ సెక్రటరీలను బదిలీ చేయవలసిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. పలువురు ప్రజాప్రతినిధులు కమిషనర్ తీరుపై అభ్యంతరాలను వ్యక్తం చేస్తూ, వార్డులలో లైట్లు వెలగడం లేదని, శానిటేషన్ సరిగ్గా చేయటం లేదనిసభలో మాట్లాడారు. కౌన్సిలర్లు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పాల్సిందిగా చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ కమిషనర్ ను కోరారు. కమిషనర్ ఏ ప్రశ్నకు సరైన సమాధానం చెప్పకపోగా క్రింది స్థాయి సిబ్బందిని అడుగుతూ ఉండటంతో చైర్ పర్సన్ అసహనానికి లోనయ్యారు. ప్రజల చేత ఓట్లు వేయించుకుని నెగ్గిన ప్రజాప్రతినిధులకు విలువ ఇవ్వరా అంటూ ప్రశ్నించారు. వార్డులలో జరిగే పర్యటనలను కౌన్సిలర్లకు తెలపవలసిన బాధ్యత లేదా అని కమిషనర్ను ప్రశ్నించారు. అభివృద్ధిపై దృష్టి సారించకుండా మొక్కుబడిగా చేసుకుంటూ పోతే ఓట్లు వేసిన ప్రజలు మమ్ములను నిలదీస్తారు. పనిచేయలేకపోతే సెలవు పెట్టి వెళ్లిపోండి అంటూ ఆవేదనగా మాట్లాడారు. వైకేఎస్, కోటిపల్లి సురేష్, వన్నెం రెడ్డి శ్రీనివాస్, కావాలి రామ సీత, తదితరులు పలు సమస్యలపై మాట్లాడారు.

## మహమ్మద్ షరీఫ్ ప్రమాణ స్వీకారానికి హాజరైన జమాల్ ఖాన్



**చింతూరు,మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మైనారిటీ ఎమ్మెల్సీ, మొహమ్మద్ అహ్మద్ షరీఫ్ కు తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మైనారిటీ వ్యవహారాల సలహాదారులుగా బాధ్యతలు అప్పగించింది. దాంతో శుక్రవారం అమరావతి సచివాలయంలో ఆయన జరిగిన ప్రమాణ స్వీకారం చేశారు.ఈకార్యక్రమానికి చింతూరు ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ హాజరైనారు. ఆయనను శాలువాతో సన్మానించినారు. ఈ సందర్భంగా జమాల్ ఖాన్‌తో షరీఫ్ మాట్లాడుతూ నిస్వార్ధంగా సేవలందించి నందుకుగాను, సేవలను గుర్తించి తనపై ప్రభుత్వం గురుతర బాధ్యతలు అప్పగించిందని అన్నారు. ముస్లిం మైనార్టీ ప్రజల యోగక్షేమాలు విద్యా, వైద్యం, పట్ల ఆర్థిక సంబంధిత వెసులుబాటు కల్పించేందుకుగాను తన సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని తెలిపారు. జమాల్ ఖాన్ కలిసిన వారిలో తెలుగుదేశం రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ, పాలకొల్లు నియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షులు సిలార్, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తక్ అహ్మద్, సీనియర్ నాయకులు సుభాని తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సెలవుల విషయంలో ఎటువంటి ఆంక్షలు విధించలేదు

**- సమాచారాన్ని వ్యాప్తి చేసే సమయంలో ఉన్నతాధికారులతో ధృవీకరించుకోవాలి**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లాలో ఉపాధ్యాయులకు సెలవుల మంజూరు విషయంలో ఎటువంటి ఆంక్షలు విధించలేదని,ఆంక్షలు విధించారన్న విషయం అవాస్తవమని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి స్పష్టం చేశారు. ఇటీవల ఉపాధ్యాయులకు సెలవుల మంజూరులో ఆంక్షలు విధించారని ఉపాధ్యాయులు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో శుక్రవారం ఉపాధ్యాయ సంఘాల నాయకులను జిల్లా కలెక్టర్ తన ఛాంబర్‌కి పిలిపించి మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు వ్యక్తిగత సెలవులు 10 శాతానికి మించి ఇవ్వద్దని తాను ఆదేశాలు జారీ చేశానన్న విషయం అవాస్తవమన్నారు. తాను అటువంటి ఆదేశాలు జారీ చేయలేదన్నారు. ఈ విషయంలో ఉపాధ్యాయులు ఎటువంటిఆందోళన చెందవద్దన్నారు. ఉపాధ్యాయులు,సంఘాల ప్రతినిధులు ఇటువంటి అవాస్తవాలను వ్యాప్తి చెందకుండాచర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటి సున్నిత సమాచారం తెలిసినప్పుడు సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో ముందుగా ధృవీకరించుకోవాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులకు కలెక్టర్ చెప్పారు. ఏదైనా సమస్య ఉంటె వెంటనే మండల విద్యాశాఖాధికారి లేదా జిల్లా విద్యా శాఖాధికారిని కలిసి తెలియజేసినట్లైతే పరిష్కారానికి వారు చర్యలు తీసుకుంటారని కలెక్టర్ వెట్రిసెల్వి తెలియజేసారు. జిల్లా కలెక్టర్ ను కలిసిన వారిలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ప్రభృతులు ఉన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా జెఏసి చైర్మన్ చోడగిరి శ్రీనివాస్, కన్వీనర్ నెరుసు రామారావు, ప్రభృతులు పాల్గొన్నారు.

## శ్రీసీతా రామస్వామి ఆలయంలో ఏకకాలంలో పార్ధివలింగ రుద్రాభిషేకం





**భీమడోలు,మేజర్ న్యూస్:** భీమడోలు మండలం గుండుగొలను శ్రీసీతా రామస్వామి ఆలయంలో కార్తీకమాసం మాసశివరాత్రి పురస్కరించుకుని విశేష అభిషేకాలు, పూజలను నిర్వ హించారు. శుక్రవారం తెల్లవారు జాము నుంచి ఆలయంలో ఆలయ అర్చకులు సుధీరాచార్యులు, పండితులు దారముక్కల ప్రసాదశాస్త్రి బృందం ఏకకాలంలో శ్రీఉమా రామ పార్థివ లింగేశ్వరస్వామికి సామూహిక నమక, చమక, మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం అలాగే శ్రీచక్ర నవావరణార్చన శాస్త్రోక్తంగా వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా పండితులు దారముక్కల ప్రసాదశాస్త్రి, ఆలయ ట్రస్టీ చైర్మన్ కొండ గంగరాజ్ కుమార్ మాట్లాడుతూ కార్తీకమాసం మాసశివరాత్రి సందర్భంగా గుండుగొలను శ్రీసీతారామస్వామి ఆలయంలో గ్రామశ్రేయస్సు, దేశాభివృద్ధిని కాంక్షిస్తూ విశేష పార్ధీవలింగ అభిషేకం, శ్రీచక్ర అర్చనలు ఏకకాలంలో చెయ్యడం జరిగిందన్నారు. కార్యక్రమంలో గుండుగొలను, పరిసర గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. ఆలయ ట్రస్టీ చైర్మన్ కొండ గంగరాజ్ కుమార్, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## శివయ్యకు లక్ష బిల్వార్చన పూజాదికాలు



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** ద్వారకాధీశుడి ఆలయంనికి ఉప ఆలయమైన శేషాచల కొండపై శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారి ఆలయంలో కార్తీకమాసంలో మాస శివరాత్రిని పురస్కరించుకుని శుక్రవారం ఉదయం నుండి విశేష పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ పరిసరాలు శుభ్రంపరసి ముఖద్వాంమునకు మామిడి తోరణాలు అరటి బోధలు విశేష పూలమాలికులతో అలంకరణ చేశారు. ఆలయ పూజారి రాఘవ స్వామి, రుత్వికులు, వేద పండితులు, గణపతి పూజ,మహన్యాస పారాయణ,ఏకాదశ రుద్రాభిషేకం, లక్ష బిల్వార్చన, సహస్ర జ్యోతిర్లింగార్చన, అమ్మవారికి కుంకుమ పూజలు,నీరాజనం మంత్రపుష్పం చేశారు. ఆలయ ఈవో యన్ వి ఎస్ ఎన్ మూర్తి పూజలో పాల్గొని పూజలు నిర్వహించారు.

# నేడు ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన కార్యక్రమాలు

**ఏలూరు,మేజర్ న్యూస్:** రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు ప్రపంచ ఎయిడ్స్ దినం 1వ తేదీ డిసెంబర్ ప్రతీ సంవత్సరం ప్రజలకు అవగాహన కల్పించేదుకు అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.

ఆ కార్యక్రమాలలో బాగంగా జిల్లా ఎయిడ్స్ నివారణ,నియంత్రణ సంస్థ ఆద్వర్యంలో 29వ తేదీ, 30వ తేదీ రెండు రోజుల పాటు ప్రజలకు "హెచ్.ఐ.వి ఎయిడ్స్", సుఖవ్యాధులు, టి.బి వ్యాధులపై అవగాహన కల్పించేందు ఒక సమాచార ప్రచార కేంద్రమును (ఐఇసీ స్టాల్) కొత్త బస్ స్టాండ్ నందు ఏర్పాటు చేశారు. ఈ సమాచార ప్రచార కేంద్రంను డా.ఎస్.శర్మిష్ట,జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారు, డా.ఎమ్.నాగేశ్వర రావు,జిల్లా లెప్రసి,ఎయిడ్స్,టీబీ అధికారి ప్రారంబించారు. ఈ సందర్బంగా డా.ఎస్.శర్మిష్ట, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి వారు మాట్లాడుతూ ప్రపంచ ఎయిడ్స్ దినము సందర్బంగా జిల్లాలో అనేక అవగాహన కార్యక్రమాలు "హెచ్.ఐ.వి,ఎయిడ్స్" పై విస్తృత ప్రచారము చేస్తున్నామని తెలియజేశారు. డా.ఎమ్.నాగేశ్వర రావు, జిల్లా లెప్రసి, ఎయిడ్స్,టీబీ అధికారి వారు మాట్లాడుతూ 30వ తేదీన సాయంత్రం 3 గంటలకు వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం ప్రాంగణములో ట్రాన్స్ జెండర్లకు, హెచ్.ఐ.వి భాదిత మహిళాలకు వారి కుటుంబ సభ్యులకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామని అనంతరం కొవ్వొత్తులతో ప్రదర్శన



ఉంటుందని, డిసెంబర్ 1వ తేదీన వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయములో ఉదయం 8.30 గంటలకు సమాజం వివక్షత తగ్గించే లక్ష్యంతో హెచ్.ఐ.వి బాదిత పిల్లలు, వారి కుటుంబ సభ్యులు, ట్రాన్స్ జెండర్లు, జిల్లా అధికారులతో కలిపి సామూహిక అల్పాహారము చేసే కార్యక్రమము నిర్వహిస్తామని, తెలిపారు. ఈ కార్యక్రమములో పి,బాలాజీ, జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్, ఎన్. హరినాధ రావు, జిల్లా సూపర్వైసర్, స్వచ్ఛంద సంస్థల సిబ్బంది పాల్గొన్నారు.

## బాలికలు, మహిళల ఉజ్వల భవిష్యత్ కోసమే కిశోరి వికాసం



**పెనుగొండ,మేజర్ న్యూస్:** యుక్త వయసులో ఉన్న బాలికలు, మహిళల ఉజ్వల భవిష్యత్తుకు 'కిశోరి వికాసం' కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని సర్పంచ్ నక్క శ్యామల సోనీ అన్నారు. కిశోరి వికాసం పై ఒకరోజు శిక్షణా కార్యక్రమం పెనుగొండ మండలం పెనుగొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు సర్పంచ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా సాధికారత, మహిళల అభివృద్ధికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందన్నారు. బాల్యం నుంచి యుక్త వయసు వరకు ఎవరి నుంచీ మోసపోకుండా కిశోరి బాలికలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో విలేజ్ లెవెల్ కమిటీ సభ్యులందరికీ శిక్షణ ఇవ్వడం జరిగింది. వీరు ఆయా గ్రామాల్లో ఆడపిల్లల రక్షణ ,చదువు, బాల్య వివాహాలపై అవగాహన, అక్రమ రవాణా ,పోషకాహారం, ప్రేమ, ఆకర్షణ మొదలగు విషయాలపై తల్లిదండ్రులకు, కిశోర బాలికలకు అవగాహన కల్పించడం పై విషయాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సుబాకర్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు జి.సుజాత, వి.రుతు కుమారి ,ఏఎన్ఎంలు,అంగన్వాడి,ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు


## రసలింగేశ్వరునికి అన్నాభిషేకం



**కొయ్యలగూడెం,మేజర్ న్యూస్,** కన్నాపురంలో వేంచేసియున్న దుర్గా భవాని రసలింగేశ్వర స్వామికి శుక్రవారం అన్నాభిషేకం ఘనంగా నిర్వహించారు. ప్రధానార్చకులు మణికంఠ శర్మ ఈ కార్యక్రమాని వేద మంత్రోచ్చారణల మధ్య జరిపించారు. ఈ ప్రాంత ప్రజలు అందరూ పంటలు సంవృద్ధిగా పండాలని, పశు పక్షాదులు సుభిక్షంగా ఉండాలని ప్రజలు స్వామిని కోరుకున్నారు. కన్నాపురం, దిప్పకాయలపాడు, తంగెళ్లగూడెం తదితర పరిసర గ్రామాల ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్యేశ్వరుని కల్యాణోత్సవాలకు చురుకుగా ఏర్పాట్లు





**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** శ్రీవారి ఆలయానికి ఉపాలయమైన నరసింహ సాగర్ వద్ద కొలువై ఉన్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయంలో వచ్చేనెల 4వ తేదీ నుంచి 10వ తేదీ వరకు వార్షిక కళ్యాణ మహోత్సవాలు జరగనున్నాయని ఆలయ ఈవో ఎన్ వి సత్యనారాయణమూర్తి తెలిపారు. ఈ ఉత్సవాలను పురస్కరించుకొని ఆలయ ముందు భాగంలో చలువ పందుళ్ళు వేసి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. 4వ తేదీన స్వామి వారిని పెండ్లి కుమారుడు గాను అమ్మవార్లను పెండ్లి కుమార్తెలుగా చేయడంతో ఉత్సవాలకు శ్రీకారం చుడతారు. 5వ తేదీన పుణ్య వచనం, 6వ తేదీన స్వామి వారికి అభిషేకము అమ్మవారికి కుంకుమార్చన, 7వ తేదీన స్వామి వారి కళ్యాణం, 8వ తేదీన అభిషేకాలు కుంకుమార్చన, 9వ తేదీన పూర్ణాహుతి,10వ తేదీన పుష్పయాగం,నిర్వహించనున్నారు. భక్తులు పై జరుగు కార్యక్రమాల్లో పాల్గొనవలసిందిగా తెలియజేయడమైనది.

### ప్రతి ఎనిమిది మందిలో

# ఒకరికి రొమ్ము క్యాన్సర్

**- ప్రముఖ అంకాలజిస్ట్ డాక్టర్ శైలజ వెల్లడి**



**ఏలూరు,మేజర్‌న్యూస్:** భారతదేశంలో రొమ్ము క్యాన్సర్ అనేది అత్యంత సాధారణ క్యాన్సర్ అని, ప్రతి 8 మందిలో ఒకరు దీని బారిన పడుతున్నారన్నారని ప్రముఖ ఆంకాలజిస్ట్ డా.శైలజ అన్నారు. స్థానిక సెయింట్ థెరిస్సా స్వయం ప్రతిపత్తి మహిళా కళాశాలలో రొమ్ము క్యాన్సర్‌పై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆశ్రంమెడికల్ కళాశాల ఆంకాలజీ విభాగానికి చెందిన డా.సింధు, డా.శైలజ పాల్గొని అధ్యాపక,విద్యార్థిని బృందాలకు రొమ్ము క్యాన్సర్ లక్షణాలు,క్యాన్సర్ ప్రాబల్యాన్ని ప్రభావితం చేసే వివిధ కారణాలైన అవగాహన రాహిత్యం,భయం, సామాజిక అపోహలు, ఆర్థిక పరిస్థితులు,కుటుంబ నేపథ్యం మొదలైన వాటిపై అవగాహన కల్పించారు. రొమ్ము క్యాన్సర్ సాధారణంగా 40 సంవత్సరాల వయసు దాటిన స్త్రీలలో ఈస్ట్రో జన్ ప్రభావమువల్ల సంభవిస్తుం దన్నారు. క్యాన్సర్ అంటువ్యాధి కాదని తెలియజేశారు. డిసెంబర్ 1ఎయిడ్స్ డే సందర్భంగా డిస్ట్రిక్ట్ ప్రాజెక్టు డైరెక్టర్, జిల్లా వైద్యాఖ అధికారి కార్యాలయం నుండి బాలాజీ ఎయిడ్స్ నివారణ గూర్చి అవగాహన కల్పించారు. హెచ్ఐవి, ఎయిడ్స్ దీర్ఘకాలిక ప్రాణాంతకమైన వ్యాధి,శరీరద్రవాల ద్వారా వ్యాప్తి జరుగుతుంది తల్లి నుంచి బిడ్డకు సోకుతుంది.రక్త మార్పిడి, అవయవ మార్పిడి,అసురక్షిత వైద్య విధానాల వల్లఈవ్యాధి సోకుతుంద న్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ మెర్సి,వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ మరియా క్రిస్టియ, ఐక్యూఏసి కో-ఆర్డినేటర్ డాక్టర్ జ్యోతిర్మయి,జువాలజీ శాఖాధిపతి ఇందిర, అధ్యాపకులు డాక్టర్ మాధవి,డాక్టర్ ప్రతిమ,ప్రసన్న ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు,రెడ్‌రిబ్బన్,రెడ్‌క్రాస్ నోడల్ ఆఫీసర్లు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## విమానాశ్రయ ఎక్స్టెన్షన్ పనుల పురోగతిపై వీడియో కాన్ఫరెన్స్

**రాజమహేంద్రవరం,నవంబర్29(ఆంధ్రటైమ్స్):** మధురపూడి విమానాశ్రయానికి సంబంధించిన పనులు షెడ్యూల్‌కి అనుగుణంగా పురోగతిలో ఉన్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి,ఎయిర్ పోర్ట్ అథారిటీ డైరెక్టర్ ఎస్.జ్ఞానేశ్వర్ లు పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం నైపుణ్యాభివృద్ధి, ఇన్ఫ్రా అండ్ డెవలప్‌మెంట్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ అమరావతి నుంచి విమానాశ్రయ పనులపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి.ప్రశాంతి వివరాలు తెలియ చేస్తూ మధురపూడి విమానా శ్రయానికి సంబంధించి పనులు చేపట్టడం జరుగుతోందని, భూసేకరణకి చెందిన మ్యూటేసన్ పూర్తి కాగా, ఐదు ఎకరాలకు సంబందించి పనులు ఈ వారంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసు కోవడం జరుగుతుందని పేర్కొన్నారు.

రెండుకోర్టు కేసులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్నట్లు తెలిపారు. వ్యవసాయ క్షేత్రాలకు అనుసంధానం రహదారి మార్గం విషయం కూడా పరిష్కారం చెయ్యవలసి ఉందని తెలియ చేశారు. ఆర్థిక పరమైన అంశాల నేపథ్యంలో వాటి పరిష్కార దిశగా అడుగులు వేయడం జరుగుతోంది అని వివరించారు.

### రైతులు త్వరితగతిన ధాన్యాన్ని మిల్లులకు తరలించుకోవాలి

**- జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి**



**పెంటపాడు,మేజర్‌న్యూస్:** శుక్రవారం మండలంలోని కె.పెంటపాడు గ్రామములో కల్లాల్లో రైతులు ఆరబెట్టిన ధాన్యమును క్షేత్రస్థాయిలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో ఆయన మాట్లాడుతూ బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనంతో వాతావరణం మార్పు కారణంగా రైతులు ఇప్పటికే కోతలు కోసి ధాన్యాన్ని జాగ్రత్త పరుచుకోవాలని లేదా కల్లాల్లో ఆరబెట్టిన ధాన్యమును రైతు సేవా కేంద్రాల ద్వారా మిల్లులకు తరలించాలని తెలిపారు. తేమశాతం 25 ఉన్న కొనుగోలు చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. రైతుకు ఏ ఇబ్బంది కలగకుండా గోనె సంచులు వాహనములను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి రైతు దీని గమనించి ధాన్యమును రైతుకు అనుకూలమైన మిల్లులకు రైతు సేవా కేంద్రాల ద్వారా అమ్ముకోవచ్చని జెసి తెలిపారు. వాతావరణం మార్పులు వలన ఏ ఒక్క రైతు మధ్య దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. రైతు పండించిన ధాన్యమును ప్రతి చివర గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు. జెసి వెంట తహసిల్దార్ ఏడిది కోట శ్రీనివాస్,వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు మురళీకృష్ణ, ఏవో పార్థసారథి, రైతు సేవాకేంద్రాల సిబ్బంది రైతులు తదితరులు ఉన్నారు.

## రైస్ మిల్లర్లు ధాన్యాన్ని త్వరితగతిన అన్లోడ్ చేయడానికి సహకారించాలి

**– జెసి టి.రాహుల్ కుమార్ రెడ్డి**





**వీరవాసరం,మేజర్ న్యూస్:** వీరవాసరం నాగజ్యోతి, దయానిధి రైసు మిల్లులు, పంజా వేమవరంలో తులసి రైసు మిల్లును జిల్లా జాయింటు కలెక్టరు శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. రైతు సేవా కేంద్రాల ద్వారా మిల్లులకు వచ్చిన ధాన్యమును వెంటనే అన్లోడ్ చేసే విధంగా మిల్లర్లు సహకరించాలని అన్నారు. అవసరాన్ని బట్టి హమాలీలను అందుబాటులో ఉంచుకుని వాహనములు అన్లోడ్ చేయించిన వెంటనే పంపివేయాలని కస్టోడియన్ అధికారులను ఆదేశించారు. ఆరబెట్టిన ధాన్యములను మిల్లులకు తరలించేందుకు అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తగినన్ని గన్ని బ్యాగులు అందుబాటులో ఉంచాలని అన్నారు. వాతావరణం అనుకూలించేవరకు వరికోతలు వాయిదా వేసుకోవాలన్నారు. దళారులను నమ్మి ధాన్యం విక్రయించవద్దని రైతులకు సూచనలు ఇచ్చారు. రైతు సేవా కేంద్రాల్లో మద్దతు ధరతో ధాన్యాన్ని విక్రయించాలని అన్నారు. నేరుగా నచ్చిన మిల్లుకు రైతులు అమ్ముకోవచ్చునని అన్నారు. అల్పపీడనం ప్రభావంతో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రతి రైతు అప్రమత్తంగా ఉండాలని జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి సూచించారు. జిల్లా జాయింటు కలెక్టరు వెంట మండల వ్యవసాయ శాఖ అధికారి బిన్సీ బాబు, ఆర్ఐ సురేష్, రెవిన్యూ, వ్యవసాయ, కోపరేటివ్ బ్యాంకు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శెట్టి బలిజ కార్తీక వన సమారాధన

**- ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్**



**కలిదిండి, మేజర్ న్యూస్,** మూలలంక గ్రామంలోని శ్రీ పెద్దింట్లమ్మ వారి దేవస్థానం ప్రాంగణంలో, శెట్టి బలిజ సంఘం కార్తీక వన సమారాధన' సభా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్, విశిష్ట అతిథిగా మాజీ ఎం.ఎల్.సి. కొల్లేరు లేక్ డెవలప్మెంట్ కమిటీ మాజీ చైర్మన్ కమ్మిలి విఠల్ రావు,గుత్తుల ఈశ్వరరావు,బండి తులసీరావు తదితర ప్రముఖులు పాల్గొని శెట్టి బలిజ సామాజిక వర్గాన్ని ఉద్దేశించి,వారి అభ్యున్నతిని ఆకాంక్షిస్తూ ప్రసంగించి శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు. కాగా,జాతి సమైక్యత కోసం పరితపించిన "జాతి రత్నం "కీ.శే.దొమ్మేటి వెంకటరెడ్డి ని, జాతిజనులు స్మరించుకొని నివాళి అర్పించారు! మహోన్నతమైన ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి గొప్ప సమైక్యతను చాటి, మంచి జ్ఞాపకాన్ని మిగిల్చిన అన్నారు. చింతపల్లి వెంకటనారాయణ. తదితరులు పాల్గొన్నారు.

## భూముల విలువలుపై అధ్యయనం చేసి రేట్లు నిర్ణయించాలి

**- అధికారులకు జెసి రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశం**



**భీమవరం,మేజర్‌న్యూస్:** జిల్లా జాయింటు కలెక్టరు ఛాంబరులో భూములు విలువలు అధ్యయనం చేసి రేట్లు నిర్ణయించుటపై జిల్లా రెవిన్యూ అధికారి, ఆర్డీవోలు, జిల్లా రిజిస్ట్రారు, జిల్లా సర్వే అధికారి, సబ్ రిజిస్ట్రార్లుతో శుక్రవారం జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో 15మంది సబ్ రిజిస్ట్రార్లు సమర్పించిన మార్కెటు విలువల ప్రపోజల్స్‌ను నిశితంగా పరిశీలించారు. శివారు ప్రాంతాలు,గ్రామాలు భూములు, పంట భూములు, ఫిష్ ట్యాంకులు, తదితర వాటికి గతంలో ఎంత రేట్లు ఉన్నాయి, ఇప్పుడు ఎంత ప్రపోజల్స్ పెట్టారని మండలాలు వారీగా సమీక్షించారు. జిల్లాకు, పట్టణాలకు దగ్గరలో భూములు, పంట భూములు, ఫిష్ ట్యాంకులు, షాపింగు కాంప్లెక్స్, అపార్ట్మెంటు మెంట్లు, తదితర వాటికి గతంలో ఎంత రేట్లు ఉన్నాయి, ఇప్పుడు మార్కెటు విలువలు పెరుగుదలపై సమగ్రంగా చర్చించారు.

ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు మాట్లాడుతూ సామాన్యులకు భారం కాకుండా భూములు అధ్యయనం చేసి రేట్లు నిర్ణయించాలన్నారు. ఓకే ప్రాంతంలో భూములు విలువలు ఓకే రకంగా ఉండాలని తారతమ్యాలు ఉండకూడదన్నారు. అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో భూములు విలువలు ఏమాత్రం పెంచవచ్చునో గతం రేట్లును బేరీజు వేసుకుని రేట్లు నిర్ణయించు కోవాలన్నారు. గతంలో ఉన్న షాపింగు కాంప్లెక్స్ లకు తరవాత ఏర్పాటుచేసిన కాంప్లెక్స్ కు రేట్లలో వ్యత్యాసం లేకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి యం.వెంకటేశ్వర్లు,జిల్లా రిజిస్ట్రారు యల్.వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, దాసి రాజు, జిల్లా సర్వే అధికారి కె.జాషువా, సబ్ జిస్ట్రార్లు, జిల్లా రిజిస్ట్రారు కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## క్షీరరామాన్ని దర్శించిన హైకోర్టు జడ్జి



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** పంచారామ క్షేత్రాలలో ఒకటైన శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానమునకు హైకోర్టు జడ్జి వి.సుజాత స్వామివారిని దర్శించుకున్నారు, ఆలయ కార్య నిర్వహణాధికారి దగ్గరుండి ఆలయ మర్యాదలతో స్వామివారి దర్శనం చేయించారు.స్వామివారి చిత్రపటాన్ని, శేష వస్త్రాన్ని వేసి పండితులు ఆశీర్వచనం చేశారు.

# స్కూల్లో పనిచేస్తున్న ఆయాలకు పెండింగ్ జీతాలు చెల్లించాలి

## – ఏఐటీయూసీ నాయకులు కే బుచ్చిబాబు డిమాండ్




**పెంటపాడు,మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న స్వీపర్,ఆయాలకు గత ఐదు నెలలుగా పెండింగ్‌లో ఉన్న జీతాలు వెంటనే విడుదల చేయాలని ఆ సంఘ నాయకులు కే బుచ్చిబాబు డిమాండ్ చేశారు. శుక్రవారం పెంటపాడు మండలంలో మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం వద్ద మండల విద్యాశాఖ అధికారికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ 2018 సంవత్సరం లో పనిచేసిన ఆయాలకు అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం 12 నెలల నుండి 24 నెలల వరకు పెండింగ్ వేతనాలు ఇవ్వలేదు అని ఆయన అన్నారు. జిల్లాలు విభజన తర్వాత పశ్చిమగోదావరి జిల్లాకు సంబంధించి 4 కోట్ల 13 లక్షల రూపాయలు. 2018 –19 సంబంధించిన బిల్లులు పెండింగ్లో ఉన్నాయి కాబట్టి వీటిపై కూడా ప్రభుత్వం దుష్టసారించి బిల్లులు మంజూరు చేయాలని కోరారు. వీరికి గుర్తింపు కార్డులు,యూనిఫామ్ కూడా ఇవ్వాలని అన్నారు. పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, విద్యార్థులకు అనుగుణంగా 100 మంది విద్యార్థులకు ఒక ఆయా నియమించాలని,రాజకీయ వేధింపులు ఆపాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని ,సుప్రీంకోర్టు నిబంధన ప్రకారం సమాన పనికి సమాన వేతనం లేక కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.వీరికి సఫాయి కార్మికుల వలె జీవో నెంబర్ 108 ప్రకారం 11,500 రూపాయలు చెల్లించాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమ కళింగ లక్ష్మణరావు,ఏఐటీయూసీ తాడేపల్లిగూడెం ఏరియా సంయుక్త కార్యదర్శ కె లక్ష్మణరావు పెంటపాడు మండల ఆయాల సంఘ సభ్యులు చుక్కల మాధవి. ఫాతిమా బేగం.జంగం ప్రమీల. వారా వెంకటలక్ష్మి .కెసత్యవతి. ముసలమ్మ.కె రాజ్యలక్ష్మి. బండారు శ్రీనివాసరావు. కొనతల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సీసి రోడ్ల నిర్మాణ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే 'పత్సమట్ల'



**భీమడోలు,మేజర్ న్యూస్:** గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు. శుక్రవారం భీమడోలు, ఉంగుటూరు మండలాల్లోని పూళ్ల, ఎంఎం పురం, కైకరం గ్రామాలలో ఉపాధిహామీ నిధులు 2కోట్ల రూపాయాల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న సీసి రోడ్ల నిర్మాణ పనులను శుక్రవారం ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు పరిశీలించారు. పనుల పురోగతి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా %మీూా% పత్సమట్ల ధర్మరాజు రోడ్డు పనిలో నాణ్యత ప్రమాణాలు పాటించి, నిర్ణీత గడువులోగ పనులు పూర్తి చేయాలని అధికారులను అదేశించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు ఎమ్మెల్యే వెంట ఉన్నారు.

# రాష్ట్రస్థాయి బాస్కెట్బాల్ పోటీలకు జోసెఫ్ డెంటల్ కళాశాల విద్యార్థిని ఎంపిక



పెదవేగి,మేజర్ న్యూస్ : సెయింట్ జోసెఫ్ దంత కళాశాల విద్యార్థిని డాక్టర్ ఈ మృదుల ఈనెల 28వ తేదీన డాక్టర్ ఈ త్రిమూర్తి ఆధ్వర్యంలో డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వారి సారథ్యంలో డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కళాశాల లో నిర్వహించిన బాస్కెట్బాల్ ఎంపికలో దుగ్గిరాల సెయింట్ జోసెఫ్ డెంటల్ కళాశాల విద్యార్థిని ఎంపికైనట్లు కళాశాల కరస్పాండెంట్ , సెక్రెటరీ ఫాదర్ జి మోజెస్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ స్లీవరాజు మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలోనీ కొట్టాయంలో ఉన్నటువంటి మహాత్మా గాంధీ యూనివర్సిటీలో డిసెంబర్ నెల 20వ తేదీ నుండి 24వ తేదీ వరకు జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో దీపిక పాల్గొంటుందని తెలిపారు. గవర్నమెంట్ కాలేజ్ ఆఫ్ డెంటిస్ట్రీ ఇండోర్ మాజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్,నేషనల్ టొబాకో కంట్రోల్ ప్రోగ్రాం మధ్యప్రదేశ్ డాక్టర్ బిఎం శ్రీ వాస్తవ క్రీడాకారిణి,ఫిజికల్ డైరెక్టర్ ఎన్ నల్లయను అభినందించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ ,సెక్రెటరీ ఫాదర్ జిమోజెస్,ప్రిన్సిపల్ ఎన్. స్లేవరాజు, విద్యార్థులు,సిబ్బంది క్రీడాకారిణి మృదుల,ఫిజికల్ డైరెక్టర్ ఎన్.నల్లయ్య ను అభినందించారు. ఈమె త్వరలో జరగనున్న మహిళా భాస్కర్ బాల్ టోర్నమెంట్లో పాల్గొంటారు అని పిడి నల్లయ్య తెలిపారు.

# ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా చిత్రలేఖనం పోటీలు



**కైకలూరు,మేజర్‌న్యూస్:** స్థానిక వైవిఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకొని కళాశాలలో రిబ్బన్ క్లబ్ ప్రారంభించారు.కళాశాల ఆధ్వర్యంలో, చిత్రలేఖనము,వకృత్వపోటీలు నిర్వహించ బడినయి. ఈ కార్యక్రమానికి కోఆర్డినేటర్ కే రమేష్ , కెమిస్ట్రీ అధ్యాపకులు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ వై శ్రీలత మాట్లాడుతూ ఎయిడ్స్ సోకిన విషయం వెంటనే తెలియకపోవడం. తెలిసేసరికి వ్యాధి ముదిరిపోయే పరిస్థితి ఉండటం వంటి కారణాలతో ఎయిడ్స్ ను నిర్మూలించటం అంతా త్వరగా సాధ్యం కాదు. లక్షణాలు పెరుగుతున్నకొద్దీరోగనిరోధకశక్తి బలహీనపడు తుంది. అంతేకాకుండా అధిక జ్వరం అకస్మాత్తుగా బరువు తగ్గడం, దగ్గు,విరోచనాలు వంటి లక్షణాలు పెరుగుతాయని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# లంకలకోడేరు పీహెచ్ సి ని ఆకస్మికంగా తనిఖీ చేసిన తాసిల్దార్



పాలకొల్లు,మేజర్ న్యూస్: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రత్యేక అధికారిగా నియమితులైన పాలకొల్లు తాసిల్దార్ వై.దుర్గా కిషోర్ లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది అందరూ సమయానికి వస్తున్నారా లేదా వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే డెలివరీ రూమ్. ఆపరేషన్ థియేటర్. వార్డు. ల్యాబ్ రూమ్. టీబి ల్యాబ్ రూమ్. ఫార్మసీ విభాగాలను పరిశీలించారు. డాక్టర్ ప్రతాప్ కుమార్ పి హెచ్ సిలో అన్ని మందులు అందుబాటులో ఉన్నాయని కుక్క కాటుకి. పాము కాటుకి వ్యాక్సిన్లు అందుబాటులో ఉన్నాయని.ల్యాబ్ నందు అన్ని రకాల వైద్య పరీక్షలు చేయిస్తున్నామని తెలిపారు. పి హెచ్ సికి ఏమైనా ఇబ్బందులు ఉంటే తెలియజేయమని డాక్టర్ అడ్డాల ప్రతాప్ కుమార్ ని తాసిల్దార్ అడిగి తెలుసుకున్నారు, వార్డులో కి ఐదు బెడ్ల అవసరమని. డెలివరీ రూమ్ లో కొన్ని పరికరాలు అవసరమని డాక్టర్ తెలిపారు, అలాగే పిహెచ్ సి వెనుక భాగంలో ఎక్కువ ఖాళీ స్థలం ఉండటం వలన మొక్కలు పెరిగి ఇబ్బందికరంగా ఉన్నదని పాములు వస్తున్నాయని తెలియజేశారు. వాటికి తాసిల్దార్ త్వరలో శుభ్రంపరిచే ఏర్పాటు చేస్తానని తెలిపారు. . ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం నవ్య జీవన్. ఆరోగ్య విస్తరణ అధికారి గుడాల హరిబాబు. ఫార్మసిస్ట్ పీవీ స్వామి. సూపర్వైజర్ ఎస్ కె అమలేశ్వరరావు. డి కమల. స్టాఫ్ నర్సులు సౌజన్య. ప్రియాంక. ముత్యవల్లి. ల్యాబ్ టెక్నీషియన్లు. కే ప్రసాద్. సిహెచ్ ప్రసాద్. బి.లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అపార్ రిజిస్ట్రేషన్ పారదర్శకంగా ఉండాలి : సిపిఎం

**కుక్కునూరు,మేజర్‌న్యూస్ :** జనన ధ్రువీకరణ పత్రాలు పారదర్శకంగా ఇవ్వాలని సీపీఎం మండల కార్యదర్శి బియ్యన శ్రీను ప్రభుత్వాని డిమాండ్ చేశారు. శుక్రవారం విద్యార్థులు తల్లి తండ్రులు అపార్ లో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తహశీల్దార్ కి సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం విద్యార్థులకు అపార్ (ఆటోమేటెడ్ పర్మినెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ) అనే పేరుతో దేశ వ్యాప్తంగా విద్యార్థులకు పర్మినెంట్‌గా ఉండాలి అని ప్రతి స్కూల్ విద్యార్థులకు రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. ఈ రిజిస్ట్రేషన్ చెయ్యాలి అంటే ఆధార్ కార్డులో ఎటువంటి తేడాలు లేకుండా,పేరులో ఒక్క అక్షరం తేడా లేకుండా ఉంటేనే రిజిస్ట్రేషన్ అవుతుంది. తేడా ఉన్న విద్యార్థులను ఆధార్ కేంద్రానికి వెళ్లి మార్చు కోమని ఉపాధ్యాయులు చెప్తే విద్యార్థి తలిదండ్రులు వెళ్లి మార్చమని అడిగితే 18 సంవత్సరాలు తక్కువ ఉన్న ప్రతి ఒక్కరు ఆన్లైన్ నుండి తీసుకున్న జనన ధ్రువీకరణ పత్రం ఖచ్చితంగా కావాల్సిందే అని చెప్పడ ంతో,జనన ధ్రువీకరణ పత్రం కోసం నాన్ అవైల్బులిటి సర్టిఫికేట్,లాయర్ నోటరీ కావాలి అని అడిగితే అవి తిసుకుని సచివాలయంలో లో ఆన్లైన్ చేపించిన కొన్ని రిజెక్ట్ అవుతున్నాయి. కొంత మందికి ఎలా తెచ్చుకోవలో అర్థం కాక ఆందోళన చెందుతున్నారు. ఇదే అదునుగా కొంత మంది దళారులు ఆసరాగా తీసుకుని 4వేల నుండి 6వేల వరకు



తీసుకుంటున్నారు. చెల్లించలేని విద్యార్థులు ఎం చెయ్యాలో దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారు. ప్రభుత్వం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు స్పందించి అపార్ రిజిస్ట్రేషన్‌కి అవసరమైన మార్పులు ప్రధాన ఉపాధ్యాయులు లేదా తహశీల్దార్ డిక్లరేషన్ ఇస్తే మార్చే విధంగా,మొత్తం విద్యార్థులకు రిజిస్ట్రేషన్ పూర్తి అయ్యేవరకు మండలంలో ప్రత్యేక క్యాంపులు పెట్టి రిజిస్ట్రేషన్ లు చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యర్రంశెట్టి నాగేంద్రరావు, సీపీఎం మండల కమిటి సభ్యులు యర్నం సాయికిరణ్, షేక్ వలిపాషా,శ్యామల లక్ష్మణరావు,పులదాసు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# హెూటళ్లను తనిఖీ చేసిన కమిషనర్



**నరసాపురం,మేజర్ న్యూస్ :** పట్టణంలోని పంజా సెంటర్ ఆహ్ హెూటళ్లను మున్సిపల్ కమిషనర్ యం అంజయ్య శుక్రవారం సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. పరిశుభ్రత పాటించకుంటే చర్యలు తప్పవని ఆయా హెూటళ్ల నిర్వాహకులను హెచ్చరించారు. పరిశుభ్రత విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించిన జరిమానా విధించి హెూటళ్లను సీజ్ చేస్తామన్నారు. ఆయనతో ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ ఆర్.ఇ నానాజీ, సానిటరి ఇంస్పెక్టర్ వేంద్ర ప్రసాద్.సానిటరి మేస్త్రి కిషోర్.నరేష్. సచివాలయ సిబంది పాల్గొన్నారు.

# చిన్ననాటి నుండే సైన్స్‌పై అవగాహన పెంచుకోవాలి





**– స్వర్ణాంధ్రలో సైన్స్ ఫెయిర్‌ను ప్రారంభించిన ఆర్డీవో దాసిరాజు**

**నర్సాపురం రూరల్,మేజర్ న్యూస్:** మండలంలోని సీతారాంపురంలో గల స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం సైన్స్ ఫెయిర్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్డీవో దాసిరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనం నుండే విద్యార్థిని విద్యార్థులు సైన్స్ పై అవగాహన పెంచుకోవడం ద్వారా అభివృద్ధి కావచ్చునని అన్నారు. ఉమ్మడి తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల నుండి సుమారు 2వేల మంది 8,9 తరగతుల విద్యార్థులు పాల్గొని 73 ప్రాజెక్టులనుప్రదర్శించారు. ఎలక్ట్రికల్ లిఫ్ట్,సోలార్ ఎలక్ట్రిసిటీ జనరేటర్, తదితర ప్రాజెక్టులను ప్రదర్శించారు. స్వర్ణాంధ్ర కళాశాలకు చెందిన పాలిటెక్నిక్ విద్యార్థులు50 ప్రాజెక్టులనుప్రదర్శించారు.27 పాఠశాలల నుండి విద్యార్థులు పాల్గొన్నారు.మొదటి, రెండవ బహుమతులను అందజేశారు. మొదటి బహుమతిగా రు 5వేలు అందించారు. ప్రాజెక్టులు ప్రదర్శించిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందించారు. బహుమతి ప్రధానోత్సవంలో కళాశాల చైర్మన్ కెవి సత్యనారాయణ, కోశాధికారి కొండవీటి త్రినాధ్, డైరెక్టర్ అడ్డాల శ్రీహరి, మాట్లాడుతూ తమ కళాశాలలో అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేశామని,ఇక్కడ విద్యాభ్యాసం చేసిన ఎంతోమంది విద్యార్థులు దేశ విదేశాల్లో స్థిరపడ్డారన్నారు. క్యాంపస్ ఇంటర్వ్యూల ద్వారా వేల మంది విద్యార్థులు ఉద్యోగాలు పొందారని వారన్నారు.ఈ కార్యక్రమంలోడైరెక్టర్ కీ ర్తి కుమార్, ప్రిన్సిపాల్ సురేష్ కుమార్, పండరీనాథ్, గోపీచంద్,పాలిటెక్నిక్ హెచ్ఓడి కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

## పురాతన వంతెనను ఢీకొన్న కారు : తప్పిన ప్రమాదం





**నరసాపురం రూరల్,మేజర్ న్యూస్:** మండలంలోని కొప్పర్రు గ్రామంలో మొగల్తూరు డ్రైన్ పై 110 ఏళ్ల క్రితం నిర్మించిన శిధిలావస్థలో ఉన్న వంతెనను గురువారం రాత్రి ఇన్నోవా కారు ఢీ కొట్టింది. నరసాపురం నుండి భీమవరం వైపు వెళ్తున్న వ్యక్తులు మద్యం మత్తులో వంతెన రైలింగ్ ను ఢీకొట్టడంతో కారు పల్టీ కొ ట్టింది. ఒకవైపు తాగునీటి పైపులైను ఉండటం వల్ల దానిని ఢీకొన్న కారు వంతెన పైనే తిరగబడింది. బలమైన పైపులైన్ కావడంతో కారు కాలువలో పడలేదని, పడితే కారులో ఉన్న వ్యక్తులు చనిపోయేవారని స్థానికులు తెలిపారు. వంతెన ఇరుకుగా ఉండటం వల్ల రాత్రి వేళల్లో తరచూ వాహనదారులు ఢీకొడుతున్నారు. రీలింగ్‌లు విరిగిపోయినప్పుడల్లా అధికారులు తాత్కాలిక మరమ్మత్తులు చేస్తున్నారు. ఈ వంతెన మీదగా నరసాపురం భీమవరం వెళ్లే వందలాది వాహనాలు ప్రతిరోజు వెళ్తూ ఉంటాయి. వంతెన ప్రమాదకరంగా ఉన్నదని, దీని స్థానంలో కొత్త వంతెన నిర్మించాలని ఎప్పటినుండో ప్రజలు కోరుతున్నప్పటికీ నాయకులు ఎవరూ స్పందించలేదు. తరచూ ప్రమాదాలు జరుగుతున్న ఈ వంతెన స్థానంలో కొత్త వంతెన నిర్మించాలని పలు గ్రామాల ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.

## లేస్ పార్కును పరిశీలించిన జౌళి శాఖ అధికారులు



**నర్సాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** మండలంలోని రుస్తుంబాధలో గల లేస్ పార్కును కేంద్ర జౌళి శాఖ అధికారులు శుక్రవారంపరిశీలించారు. నరసాపురం ప్రాంత లేసుత్పత్తులకు కేంద్ర ప్రభుత్వం భౌగోళిక గుర్తింపునిచ్చిన నేపథ్యంలో ఈ పరిశీలనకు ప్రాధాన్యత సంతరించుకుంది. దక్షిణాది ప్రాంత రీజనల్ డైరెక్టర్ ఏ లక్ష్మణరావు, విజయవాడ అసిస్టెంట్ డైరెక్టర్ అపర్ణ లక్ష్మి లేసు ఉత్పత్తులను పరిశీలించారు.

అనంతరం రా మెటీరియల్ సెంటర్ ను, మొగల్తూరు మండలం కేపీ పాలెంలో గల ట్రైనింగ్ సెంటర్‌ను వారు పరిశీలించారు.లేస్ పార్క్ మేనేజర్ కుసుమ కుమారి, అకౌంట్ మేనేజర్ రామలింగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ విద్యుత్ కనక్షన్లు మంజూరులో జాప్యం నివారించాలి

**– విద్యుత్ వినియోగదారుల సమస్య పరిష్కార వేదికలో సదస్సు రైతుల మొర**



**కొయ్యలగూడెం,మేజర్ న్యూస్,** వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేయడంలో తీవ్ర జాప్యం జరుగుతుందని పలువురు రైతులు మొరపెట్టుకున్నారు. కొయ్యలగూడెం విద్యుత్ సబ్–స్టేషన్ వద్ద శుక్రవారం నిర్వహించిన విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక సదస్సులో మండలంలోని పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు. పొలాల్లో వ్యవసాయ బోర్లు వేసుకుని విద్యుత్ కనెక్షన్ల కోసం దరఖాస్తు చేసుకుని నెలలు గడిచిపోతున్నా కనెక్షన్లు మంజూరు కావటంలేదని రైతులు అధికారులను నిలదీశారు. బోర్లలో నీళ్లు ఉన్నా,విద్యుత్ కనెక్షన్లు లేక పంటలు సాగు చేసుకోలేకపోతున్నామని అందువల్ల సత్వరం కనెక్షన్లు మంజూరు చేయడానికి చర్యలు తీసుకోవాలి రైతులు కోరారు. మండలంలోని గంగన్నగూడెం గ్రామంలో గత ప్రభుత్వ హాయాంలో మంజూరైన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయాలని గంగన్నగూడెం పరిసర గ్రామాల రైతులు అధికారులకు విజ్ఞప్తి చేశారు. యర్రంపేట పంచాయతీ శివారు గ్రామాలతో పాటు మండలంలోని ఇతర గ్రామాల్లో కూడా విద్యుత్ లో–ఓల్టేజ్ ఏర్పడి మోటార్లు కాలిపోతున్నాయని, తరచుగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, రైతులు తెలిపారు.స్థానిక మండల ట్రాన్స్‌కో ఏ.ఈ. ఎస్.అప్పారావు ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. విద్యుత్ వినియోగదారుల సమావేశంలో సీజీఆర్ఎఫ్ చైర్ పర్సన్ బి.సత్యనారాయణ, సాంకేతిక సభ్యులు ఎస్.ఆర్.మసీల మణి, ఆర్థిక సభ్యుడు షేక్ బాబర్ తదితరులు పాల్గొన్నారు.

## నిత్యాన్నదాన్న పథకానికి రూ.2 లక్షలు విరాళం





**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** శ్రీ ఒకుళ మాతా నిత్యాన్నదాన ట్రస్ట్‌కు వేరువేరు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు శుక్రవారం ఉదయం స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ఆఫీసు వద్ద సిబ్బందికి ఏలూరు వాస్తవ్యులు కొఠి రాజామణి 1 లక్ష అలాగే హైదరాబా దుకు చెందిన వకుళాభరణం సిరిపురపు నరసింహ కణ్ణన్ విరాళాలను సమర్పించారు. దాతలకు దేవాలయ ఏఈఓ నటరాజ్ బాండ్ పత్రాలను స్వామివారి ప్రసాదాలను అందించి అభినందనలు తెలిపారు.

## ఇంచార్జ్ జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారిగా శ్రీనివాసరావు



**భీమవరం,మేజర్ న్యూస్:** పశ్చిమ గోదావరి జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారిగా పనిచేస్తున్న ఎం.మోహన్ రావును జాయింట్ డైరెక్టర్‌గా అమరావతి ఏపీ సెక్రటేరియట్‌లోని ప్లానింగ్ శాఖకు బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రణాళిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పీష్ కుమార్ గురువారం ఉత్తర్వులు జారీచేశారు.వీరి స్థానంలో కంటిపూడి శ్రీనివాసరావును పశ్చిమగోదావరి ఇంచార్జ్ జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారిగా నియమించడం జరిగింది.

## సొషల్ మీడియా దుర్వినియోగంపై అవగాహనా కార్యక్రమం






**అగిరిపల్లి,మేజర్ న్యూస్:** నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో మండల పరిధి చొప్పరమెట్ల గ్రామ శివారు తాడే పల్లిలో శుక్రవారం ఈదర సెక్టార్ అంగ న్వాడీ కార్యకర్తలకు మాదకద్రవ్యాలు, సొషల్ మీడియా దుర్వి నియోగం పైఅవగా హనా కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నవజీవన్ బాల భవన్ ప్రోగ్రాం మేనేజర్ గోళ్ళమూడి శేఖర్ బాబు మాట్లాడుతూ సమాజ శ్రేయస్సుకు మాదకద్రవ్యాల నియంత్రణ ఎంతో ముఖ్యమని,యువత ఉజ్వల భవిష్యత్‌ను నాశనం చేసే, మాదకద్రవ్యాల వినియోగాన్ని పూర్తిగా రూపుమాపేందుకు, ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. ప్రత్యేకించి యువతలో, కిశోర ప్రాయంలోని వారిలో ఈ రుగ్మత ఎక్కువగా ఉందని,సొషల్ మీడియా దుర్వినియోగం జరుగుతుందని, సోషల్ మీడియా మంచితో పాటు చేడు కూడా మనం చూస్తున్నామని, సోషల్ మీడియాకి బానిసలై,మానసిక, అనారోగ్యం వంటి సమస్యలలో జూదం, సైబర్ సంబంధమైన వ్యసనాలు, లైంగిక వ్యసనాలు,పోర్నోగ్రఫీ, ఆన్‌లైన్ గేమ్స్ కు బానిసలవడం,సోషల్ నెట్‌వర్కింగ్ సైట్‌లకు బానిసలుగా మారిన యువత ఎక్కువ శాతం ఉన్నారని అన్నారు.సమస్యలతో ఉన్న విద్యార్థులకు, యువ తకు నూజివీడు మండలం పొనసానపల్లిలో ఏర్పాటు చేసిన బోస్కో డీఅడిక్షన్ కేంద్రాన్నిఉచితంగా 9490492020కి సంప్రదించవచ్చు అని అన్నారు.

అంగన్ వాడి సూపర్ వైజర్ జి.రాగమయి మాట్లాడుతూ మత్తు పదార్థాలు, సోషల్ మీడియా దుర్వినియోగం పై అంగన్ వాడి టీచర్స్‌కి నవజీవన్ బాల భవన్ వారు అవగాహనా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినయించదగ్గ విషయం అని,వారి సేవలను ఉపయోగిం చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమములో నీతోడు మానసిక వికాసకేంద్రం జోనల్ కోఆర్డినేటర్ డి.వెంకటేశ్వరావు, అంగన్ వాడి సెంటర్ ఈదర సెక్టార్ విభాగాల టీచర్లు,తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లు మరమ్మత్తులు చేయాలని కోరుతూ సిపిఎం ధర్నా




**నరసాపురం,మేజర్ న్యూస్:** నర్సాపురం టు వయా మత్స్యపూరి భీమవరం ఆర్ అండ్ బి రోడ్డు,కొత్త నవరస పురం పాత నవరసాపురం ఆర్ అండ్ బి రోడ్డు పునర్నిమించాలని, శిథిలమైన రోడ్లను బాగు చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఆర్ అండ్ బి కార్యాలయం వద్ద శుక్రవారంధర్నా నిర్వహిం చారు.అనంతరం ఏ ఈ ప్రసన్నకుమార్‌కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కవురు పెద్దిరాజు,పట్టణ కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు మాట్లాడుతూ మండలంలో నర్సాపురం- భీమవరం వయా మత్స్యపురి ఆర్ అండ్ బి రోడ్డు సరిపల్లి,లిఖితపూడి,కప్పర్రు గ్రామాలలో రోడ్డు మొత్తం శిధిల వ్యవస్థకు చేరుకుని గుంతలు ఏర్పడి ప్రజలు ప్రయాణం చేస్తానికి చాలా అసౌకర్యంగా ఉంటుందన్నారు.నిత్యం రద్దీగా ఉండే ఈ రోడ్డులో ఈ గోతులు గుంతల వల్ల ప్రజల ప్రమాదాలకు గురవుతున్నారు అన్నారు.తక్షణం ఈ రోడ్డును యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలన్నారు. పాత నవరాసపురం కొత్త నవరసపురం రోడ్డు పునర్నిర్మాణా పనులు చేపట్టి నాలుగైదు సంవత్సరాలు గడుస్తున్న గాని ఇంతవరకు రోడ్డు నిర్మాణం చేపట్టలేదు అన్నారు. ఈ రోడ్లు ప్రయాణం చేయాలంటే ప్రాణాలను అరచేతిలో పట్టుకుని ప్రజలు ప్రయాణాలు చేస్తూ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇదే రోడ్లో బాడవ వై వి లంక, చించినాడ,రాజోలు వరకు నిత్యం వందలాదిమంది ప్రయాణాలు చేస్తుండేవారు అన్నారు. ఈ రోడ్డు నిర్మాణం నోచుకోలేక ఆయా గ్రామాల ప్రజలు విద్యార్థులు కళాశాలకు స్కూలుకు రావాలన్నా, వెళ్లాలన్న చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కమిటీ సభ్యులు పొగాకు నారాయణరావు, బుడి జోగేశ్వరరావు,మండల కార్యదర్శి జల్లి రామ్మోహన్రావు, మండల కమిటీ సభ్యులు తెలగంచేటి సత్యనారాయణ జిల్లా కమిటీ సభ్యురాలు పొగాకు పూర్ణ,కే నరేష్ హరి తదితరులు పాల్గొన్నారు.

## మోగల్లు రేషన్ షాప్ డీలర్ కర్రి ఉదయకుమారి మృతి



**పాలకోడెరు,మేజర్ న్యూస్,** పాలకోడేరు మండలంలోని మోగల్లు రేషన్ షాప్ డీలర్ కర్రి ఉదయకుమారి(64) శుక్రవారం మృతి చెందారు. ఈ మె గత కొంతకాలంగా అనారోగ్యంతో ఉంటూ ,రాజమహేంద్రవరంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. ఈమెకు ఒక కుమారుడు వున్నారు. భర్త కూడా ఇటీవలే మృతి చెందారు. ఈమె మోగల్లు గ్రామంలో తొలుత ఠాగూర్ విద్యా నికేతన్ పేరుతో కాన్వెంట్‌ను కూడా నిర్వహించారు. ఈమె మృతి పట్ల తహసిల్దార్ భారతి విజయలక్ష్మి,,సివిల్ సప్లైస్ డిప్యూటీ తహసీల్దార్ ఆది శేషయ్య, రేషన్ డీలర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు జల్లూరి సూర్యనారాయణ, అధ్యక్షులు దొంగ కృష్ణ, ప్రధాన కార్యదర్శి సోము సాయి కృష్ణ తదితరులు సంతాపం ప్రకటించారు..

# నేడు,రేపు సీతారాంపురంలో వన సమారాధనలు

**నర్సాపురం రూరల్,మేజర్‌న్యూస్:** మండలంలోని సీతారాంపురంలోని జేబీర విద్యాసంస్థల పక్కన నియోజకవర్గస్థాయి దళితుల ఆత్మీయ సమ్మేళనం శనివారం నిర్వహించనున్నారు. ఇదే గ్రామంలో లేస్ పార్కు పక్కన తెలగ, కాపు వన సమారాధన ఆదివారం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ రెండు చోట్ల నిర్వాహకులు ఏర్పాట్లను శుక్రవారం పరిశీలించారు.

# చేపల తూము సెంటర్‌లో అఖండ అన్న సమారాధన





**ఏలూరు,మేజర్ న్యూస్:** స్థానిక 40 డివిజన్ చేపల తూము సెంటర్‌లో వేంచేసియున్న శ్రీ అవి ముక్తేశ్వర స్వామి దేవాలయం ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మాస శివరాత్రి మహోత్సవ సందర్భంగా 8 వేల మంది భక్తులకు అఖండ అన్న సమారాధన జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు గుండాల దుర్గారావు మాట్లాడుతూ అఖండ ఉన్న సమారాధనకిధన రూపేనా, వస్తురూ ే ఎనా సహాయ సహకారాలు అందించిన భక్తులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ అర్చకులు పవన్ కుమార్ శర్మ అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులచే వారి గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో కిలాడి దుర్గారావు, సాసుపల్లి యుగంధర్ ప్రసాద్,ఆకుల రంగా రావు,భౌరోతు బాలాజీ,పిన్నింటి మహేష్,సరిది రాజేష్, శేషపు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అభయ రక్షక మహిళా దళం గస్తీ చర్యలు






**ఏలూరు,మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ ఆదేశాలపై జిల్లాలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న అభయ రక్షక మహిళా దళం సభ్యులు,మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎం.సుబ్బారావు ఆధ్వర్యంలో మహిళా ఎస్సై కాంతిప్రియ వారి సిబ్బందితో కలిసి శుక్రవాలు గస్తీలు నిర్వహించారు. జిల్లాపరిధిలో గస్తీ జిల్లా ఎస్పీ ప్రతాప్ శివకిషోర్ ఆదేశాల మేరకు ,ఏలూరు, నూజివీడు, జంగారెడ్డిగూడెం, పోలవరం సబ్ డివిజన్లలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో గస్తీ నిర్వహణ.మహిళలపై ఎటువంటి అఘాయిత్యాలు జరగకుండా గస్తీపై దృష్టి.గస్తీ చేపట్టిన ప్రదేశాలు:పబ్లిక్ ప్రదేశాలు, బస్టాండ్లు రైల్వే స్టేషన్ తదితర ప్రాంతాలు.ఆకతాయిలు మహిళలపై వేధింపులకు పాల్పడకుండా కట్టుదిట్టమైన చర్యలు.అభయ రక్షక మహిళా దళం ప్రత్యేక బాధ్యతలు తీసుకున్నారు. మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన అభయ రక్షక దళం సిబ్బంది అవసరమైన ప్రాంతాల్లో ప్రత్యక్ష పర్యవేక్షణ .మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రత్యేక శ్రద్ధ వహించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112 సేవలు ద్వారా పది నిమిషాల్లో బాధితులకు సత్వర రక్షణ కల్పిస్తామని ప్రత్యేక దళం మహిళల బాధితులకు భరోసా కల్పించారు.

## 'బొంతు' వారి కార్తీక వనభోజనాలు





**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్:** జీలుగుమిల్లి గ్రామానికి చెందిన బొంతు వారి కుటుంబ సభ్యులు కార్తిక వనభోజనాలు బొంతు భద్రం పామాయిల్ తోటలో ఘనంగా నిర్వహించారు. ఒకే బొంతు కుటుంబ సభ్యులు 221 మంది వన సమరాధనలో పాల్గొన్నారు. తాతలు మామ్మలు నుంచి మనవళ్ళు వరకు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని యోగక్షేమాలు తెలుసుకొని ఎంతో ఆనందంగా సంతోషంగా గడిపారు. యువకులు ,పిల్లలు డీజే ఆటపాటలతో ఉల్లాసంగా రోజంతా గడిపారు .కుటుంబ సభ్యులందరూ ఒకేసారి కలవడంతో ఆనందంగా వన భోజనాలు కార్యక్రమం జరిగింది. ప్రతి ఒక్కరు ఏడాదికి ఒక్కసారైనా కుటుంబ సభ్యులందరూ కలుసుకుని ఉల్లాసంగా గడపాలని బొంతు ఫ్యామిలీస్ సూచించారు.

## వనసమారాధనలో సహపంక్తి భోజనం సాంప్రదాయాలపై అవగాహన



**భీమడోలు,మేజర్ న్యూస్:** మండలంలో ప్రాథమికోన్నత పాఠశాల అన్నేవారిగూడెం నందు ఆ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఏర్పాటు చేసిన మహా వనభోజన కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి భాస్కర్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు, గ్రామస్తులు, తల్లిదండ్రులతో కలిసి భోజనాన్ని చేయడం జరిగినది. విద్యార్థులకు సహపంక్తి భోజనం గురించి సంస్కృతి సాంప్రదాయాల గురించి చెప్పడం జరిగింది ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేసిన ప్రధానోపాధ్యాయులు మస్తాన్ ,ఉపాధ్యాయులును అభినందించడం జరిగినది.

## అన్నదాన భవన నిర్మాణానికి ఐదు లక్షల విరాళం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి అన్నదాన భవన నిర్మాణానికి శుక్రవారం రాజమహేంద్రవరానికి చెందిన కొవ్వూరి శివ శంకర రెడ్డి, పద్మ వారి కుటుంబ సభ్యులు రూ.5,01,000లు విరాళంగా అందించారు.

వీరికి ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామివారి చరిత్ర గురించి వివరించారు. డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధర్ రావు, సిబ్బంది స్వామివారి చిత్రపటం అందించారు.

# సైబర్ క్రైమ్‌పై అవగాహన కల్పించిన వన్ టౌన్ పోలీసులు



**ఏలూరు,మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్,డిఎస్పి డి శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ,ఎస్సై మదీనా భాష, సైబర్ సెల్ ఎస్ఐ మధు వెంకట రాజా జూనియర్ కాలేజ్ నందు విద్యార్థులకు సైబర్ నేరాల నిర్మూలన కొరకు తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు సైబర్ నేరాల వలన కలిగే అనర్థాలను గురించి భద్రత, జాగ్రత్తలపై వివరాలు తెలియజేశారు. ఆధునిక సమాజంలో సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న అనర్థాలను గురించి సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా స్కూల్లోనూ కాలేజీలోనూ విద్యార్థిని విద్యార్థులకు అవనగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు, సైబర్ నేరాల పై విద్యార్థిని విద్యార్థులలో అవగాహనను కల్పించి వారి ద్వారా సోషల్ మీడియా అనర్థాల నివారణ కొరకు తీసుకుంటున్నటువంటి చర్యలను గురించి వివరించారు రహదారి ప్రమాదాల నివారణ రోడ్డు భద్రత నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. రహదారిపై జాగ్రత్తలు పాటించడం,ప్రమాదాలను నివారించడంలో తమ పాత్ర ఎంత ముఖ్యమో సోషల్ మీడియా ద్వారా జరిగే అనర్థాలు, మోసాల గురించి విద్యార్థులకు వివరించి, వీటికి గురి కాకుండా ఉండే చిట్కాలను అందించారు. ప్రతిరోజు అభయ రక్షకతల సభ్యులు గస్తీ తిరుగుతున్నారని, ప్రజలు ఏదైనా అత్యవసర సమయంలో పోలీసు వారి సహాయాన్ని పొందాలి అంటే డయల్ 112 కు ఫోన్ చేసిన వెంటనే పది నిమిషాల వ్యవధిలో పోలీసు వారి సహాయ సహకారాలు అందుతాయని ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 కి ఫోన్ చేసి సమాచారం అందించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్,ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామివారి మహా పడి పూజ



**ఏలూరు,మేజర్ న్యూస్:** జనసేన పార్టీ నాయకులు నారా శేషు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి వారి మహా పడి పూజా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) దంపతులు హాజరయ్యారు. అయ్యప్ప స్వామి వారికి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ బొద్దాని శ్రీనివాస్,టిడిపి సీనియర్ నాయకులు పిఎన్ఆర్ రాజేశ్వరరావు,టిడిపి నాయకులు తిరుపతి రావు పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్తకు ఎమ్మెల్యే రోషన్ కుమార్ ఆర్థిక సహాయం



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** కష్టాల్లో ఉన్న కార్యకర్తకు ఆర్థిక సహాయం చేసి వారికి నేనున్నానంటూ భరోసా కల్పిస్తు ఇచ్చిన మాట ప్రకారం ముందుకు వచ్చి నెల రోజుల్లోనే జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన టిడిపి కార్యకర్త సయ్యద్ అన్వర్ కు. 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి మంచి మనసును చాటుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.నెల రోజుల కిందట జంగారెడ్డిగూడెం టౌన్ హాల్లో క్లస్టర్ సమావేశంలో శాసనసభ్యులు కార్యకర్తల కష్టాలను అడిగి తెలుసుకున్నారు .

అదే సమయంలో పట్టణానికి చెందిన సయ్యద్ అన్వర్ తన కష్టాన్ని శాసనసభ్యులు ముందు వివరిస్తూ సార్ నా పేరు సయ్యద్ అన్వర్. నేను ఆటో ఆట తోలుకుంటూ జీవనం గడుపుకునేవాడిని సార్.ఎలక్షన్ సమయంలో పార్టీ కోసం రెండు నెలలపాటు కష్టపడి పని చేశాను సార్ రెండు నెలలు ఖాళీగా ఉండటం వలన కుటుంబం గడవడం కూడా కష్టంగా మారింది సార్ నాకు కొంత ఆర్థిక సహాయం చేస్తే సొంతంగా ఆటో కొనుక్కుంటాను సార్...(అని)కార్యకర్త ఎమ్మెల్యేకు వివరించగానే ఎమ్మెల్యే మాట్లాడుతూ నేను నీకు అండగా ఉంటా..ఒక నెల రోజుల్లో 50 వేల రూపాయలు నేను నీకు సహాయం చేస్తాను అని. మాట ఇచ్చారు.. ఇచ్చిన మాట ప్రకారం శాసనసభ్యులు జంగారెడ్డిగూడెం టౌన్ హాల్లో జరిగిన జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు. సయ్యద్ అన్వర్‌కు 50 వేల రూపాయ చెక్కును అందజేసి గొప్ప మనసును చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి బిజెపి జనసేన నాయకులు పాల్గొన్నారు.

## ప్రకృతి ఆహారాన్ని తీసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి



**పాలకోడేరు,మేజర్ న్యూస్** ఆరోగ్యమే మహా భాగ్యం అన్నారు పెద్దలు.అందువల్ల ప్రతి ఒక్కరూ జంక్ ఫుడ్ లు,ఐస్ క్రీం లు, పిజ్జాలు,బర్గర్లు వైపు చూడకుండా వాటికి దూరంగా వుంటూ, ప్రకృతి ఆహారాన్ని మాత్రమే తీసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఈ సూత్రం అన్ని వయసుల వారికి అవసరమే అని ఎం ఎల్ పి హెచ్ లలిత శుక్రవారం ఉద్బోధించారు. రాష్ట్రీయ బాల సురక్ష కార్యక్రమంలో భాగంగా విసాకోడేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పరీక్షలు ద్వారా పిల్లలలో ఎదుగుదల లోపం రక్తహీనత బి పి దృష్టి లోపం ఇతర అనారోగ్య లక్షణాలను గుర్తించి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యుని చే పరీక్షించి ఇతర చికిత్సలకు అవసరమైన వారిని జిల్లా ఆసుపత్రికి పంపించి తగిని చికిత్సలు చేయిస్తామన్నారు ఏడాదిలో రెండు మూడు సార్లు ఈ వైద్య పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆశావర్కర్లు విద్యార్థులు ఉపాధ్యాయులు సంబంధిత ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు

## నిరుద్యోగ యువతకు అవకాశం కల్పించిన ఎమ్మెల్యే రోషన్





**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్:** స్థానిక టౌన్‌హాల్ నందు నిరుద్యోగ అభ్యర్థులు ఇంటర్వ్యూ, ఆఫ్ లైన్ పరీక్షకు హాజరయ్యారు. ప్రవేట్ కంపెనీలతో ఉద్యోగ నియామక ప్రక్రియ ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే రోషన్ కుమార్. 220 మందిని ఇంటర్వ్యూ ప్రక్రియ పూర్తి చేశారు. గ్రామాలలో మంచి నైపుణ్యం గల యువతను గుర్తించాలి,ఇంగ్లీష్ భాషలో పట్టు ఉండాలి, కమ్యూనికేషన్ స్కిల్స్ ఉండాలి మాట్లాడ గలగాలి,పోటీతత్వంలో నిలదొక్కుకోవాలి,అవకాశాలను అందిపుచ్చు కోవాలి, నా ఆశయం ఒక్కటే, నియోజకవర్గం అభివృద్ధి వైపే కూటమి నాయకత్వంలో మంచి ఉద్యోగ అవకాశాలను కల్పిస్తాం అన్నారు. శాసన సభ్యులు రోషన్ కుమార్ యువతకు ఉద్యోగాల కల్పన కోసం ప్రవేట్ భాగస్వామ్యంతో ప్రత్యేకంగా నిరుద్యోగులను ఇంటర్వ్యూ చేసి ఉద్యోగ అవకాశాలు కల్పించటానికి కృషి చేశారు. ఈ ఎంపిక ప్రక్రియలో ఎటువంటి రాజకీయం లేదని,అర్హత కమ్యూనికేషన్ స్కిల్స్ ప్రాతిపదికగా తీసుకుని గుర్తించడం జరుగుతుందని ఎమ్మెల్యే రోషన్ కుమార్ విలేకరులకు తెలియజేశారు.

## కొత్త వ్యవసాయ బోర్లుకు విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేయాలి



**ఏలూరు,మేజర్ న్యూస్:** కొత్త వ్యవసాయ బోర్లుకు విద్యుత్ కనెక్షన్లు వెంటనే మంజూరు చేయాలని ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కట్టా భాస్కరరావు, కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఏలూరు అన్నే భవనంలో వ్యవసాయ బోర్లకు విద్యుత్ కనెక్షన్ల సమస్యపై వారు మాట్లాడారు. జిల్లాలో 720 కొత్త వ్యవసాయ బోర్లకు విద్యుత్ కనెక్షన్ మంజూరు చేయకపోవడం వలన రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. బోర్లు పైన ఆధారపడి వ్యవసాయం చేస్తున్న రైతులకు పంటలకు నీరు అందడం లేదన్నారు. వ్యవసాయ బోర్లకు విద్యుత్ కనెక్షన్లు కోసం రైతులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్నిచోట్ల రైతుల నుండి విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది విద్యుత్ కనెక్షన్ల మంజూరు కోసం లంచాలు తీసుకోవడం దారుణమని విమర్శించారు. విద్యుత్ కనెక్షన్ల మంజూరుపై జరుగుతున్న అవినీతిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొత్త వ్యవసాయ బోర్లకు పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులకు వెంటనే విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేయాలని కోరారు. లేని పక్షంలో రైతుల సమీకరించి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# అవి ముక్తేశ్వర స్వామి దేవాలయంలో భారీ అన్నసమారాధన

**ఏలూరు,మేజర్ న్యూస్:** స్థానిక 40వ డివిజన్ లో ఉన్న అవి ముక్తేశ్వర స్వామి వారి దేవాలయం నందు కార్తీక మాసోత్సవం శుభ సందర్భంగా శుక్రవారం భారీ అన్నసమారాధన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోన్ చైర్మన్, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధికార ప్రతినిధి ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి రెడ్డి అప్పల నాయుడు హాజరయ్యారు. తొలుత రెడ్డి అప్పల నాయుడుకి ఆలయ కమిటీ సభ్యులు,ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రెడ్డి అప్పల నాయుడు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ అతి పవిత్రమైన ఈ కార్తీక మాసంలో భారీ సంఖ్యలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం, దీనికి మమ్మల్ని ఆహ్వానించడం చాలా సంతోషదాయకం అని అన్నారు.. ప్రతి మనిషి ఆత్మలోనే పరమాత్ముడు ఉంటారని భోళా శంకరుడిని నమ్మి కొలిచిన వారికి ఎల్లవేళలా ఆయన రక్షణగా ఉంటారని పేర్కొన్నారు. కార్తీక మాసంలో శివుని నామ స్మరణం ప్రతి ఒక్కరు జపించాలని, ఈ



నామాలను నిత్యం స్మరిస్తే సదాశివుడు అనుగ్రహం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గుండాల దుర్గారావు,బొరోతు బాలాజీ, ఆకుల రంగారావు,యుగంధర్ ప్రసాద్,సరిది రాజేష్, జనసేన నాయకులు నిమ్మల జ్యోతి కుమార్,ప్రసాద్, ఎర్రించి ధర్మేంద్ర, జనసేన రవి,ఇద్దుం చిరంజీవి మరియు వివిధ హోదాల్లో ఉన్న జనసేనపార్టీ నాయకులు,కార్యకర్తలు,భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు..